క్లుప్తంగా

బీఎస్పీ కార్మిక విభాగం మండల అధ్యక్షుడిగా అఖిల్



మరిపెడ రూరల్: బీఎస్పీ కార్మిక విభాగం మండల అధ్యక్షుడిగా ఎడెల్లి అఖిల్‌ను నియమించినట్లు కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు ఐనాల పరశురాములు సోమవారం తెలిపాడు.

భద్రాచలం వరకు మాలధారుల పాదయాత్ర



గూడూరు: మండల కేంద్రంలో హనుమాన్ మాలలు ధరించిన 30మంది మాలధారులు సోమవారం భద్రాచలం సీతారాముల దర్శనానికి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. గూడూరుకు 150కిలోమీటర్ల దూరంలో ఉన్న భద్రాచలంకు ప్రతీ సంవత్సరం వెళ్తున్నట్లు గురుస్వామి మేరుగు మల్లయ్యగౌడ్, బీరం శ్రీపాల్‌రెడ్డి తెలిపారు.

ఆలయానికి వెండి బహూకరణ



గార్ల: గార్ల సమీపంలోని మర్రిగూడెం వేంకటేశ్వరస్వామికి గార్లకు చెందిన దాత అత్తులూరి సత్యనారాయణ రమాదేవి దంపతులు సోమవారం దేవాలయంలో సుమారు రూ.35వేల విలువ గల అరకేజీ వెండిని బహూకరించారు. సర్పంచ్ భూక్యా బుజ్జి, సీహెచ్ రవి, కిరణ్, పాల్గొన్నారు.

బియ్యం అందజేత

కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌కి చెందిన గుండు సాయిలు ఇటీవల మృతిచెందగా, సోమవారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్ పరామర్శించి, క్వింటా బియ్యం అందజేశారు. మండలంలోని ఇంటికన్నె గ్రామానికి చెందిన అన్నపురపు శ్రీను అనే వ్యక్తి ఇటీవల మృతిచెందాడు. ఈమేరకు సోమవారం హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి క్వింటా బియ్యం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు నలమాస సందీప్, ఉపాధ్యక్షుడు షరీఫ్, ప్రధానకార్యదర్శి బోళ్ల హరీశ్ పాల్గొన్నారు.

గిఫ్ట్ ప్యాకెట్ల పంపిణీ

దంతాలపల్లి: ముస్లింలకు రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్లను సోమవారం మండల ఎంపీపీ ఒలాద్రి ఉమా మండల కేంద్రంలో ముస్లింలకు పంపిణీ చేసి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దర్శనాల సుస్మిత, రైతు మండల సమితి కోఆర్డినేటర్ ఒలాద్రి మల్లారెడ్డి, ఎంపీటీసీ యాకన్న, తహసీల్దార్ శివాని, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంపీఓ అప్సర్ పాషా పాల్గొన్నారు.

నేడు 'ఎడ్లబండ్ల' ప్రదర్శన

మరిపెడ: మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని మాకుల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించనున్నారు. ఆలయం సమీపంలోని మారెమ్మతల్లికి భక్తులు మొక్కులు తీర్చుకుంటారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి

గూడూరు: స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రభుత్వ అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేస్తున్న ఐకేపీ వీఓఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, ఎంపీటీసీ కత్తి స్వామి కోరారు. మండల కేంద్రంలో మండల ఐకేపీ వీఓఏలు తమ సమస్యల సాధన కోసం సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు సోమవారం ప్రారంభించగా, వారు మద్దతు పలికారు. సమ్మెకు కాంగ్రెస్ నాయకులు వేం శ్రీనివాస్‌రెడ్డి, ఎండీ.యాకూపాష, బుడిగె సతీష్‌గౌడ్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఐకేపీ వీఓఏల జిల్లా కన్వీనర్ చింత మౌనిక, మండల కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నెల్లికుదురు: స్థానిక మయూరి మండల సమాఖ్య కార్యాలయం ఆవరణంలో వీఓఏల నిరవధిక సమ్మెను సీఐటీయూ మండల కార్యదర్శి ఇస్సంపెల్లి సైదులు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్, అప్పిరెడ్డి, తిలక్ బాబు, ఎల్లయ్య వీఓఏలకు సంఘీభావం తెలిపారు.

గార్ల: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం గార్లలో గ్రామదీపికలు నిరవధిక సమ్మెకు దిగి, నిరాహారదీక్ష చేపట్టారు. ఈ దీక్షను గ్రామ దీపికల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శోభారాణి ప్రారంభించి మాట్లాడారు. నిరాహార దీక్షలో బోళ్ల ఉమ, వినోద, అనిత, అరుణ, జ్యోతి, లక్ష్మి, కల్పన, రమ పాల్గొన్నారు.

బయ్యారం/గంగారం: బయ్యారం బస్టాండ్ సెంటర్‌లో వీఓఏలు నిరహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరంను సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట ఉపేందర్ సందర్శించారు.

మహబూబాబాద్ రూరల్: వీఓఏల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న అన్నారు. సమస్యలు పరిష్కరించాలని మండల సమాఖ్య కార్యాలయ సమీపంలో సోమవారం వీఓఏల సమ్మె శిబిరం ప్రారంభించారు. కార్యక్రమంలో వీఓఏల సంఘం మండల అధ్యక్షురాలు పవన్, లలిత, రాజు, కవిత, శశికళ, ఉమా, తులసి, శిరీష, పాల్గొన్నారు.



గూడూరు: దీక్షలో పాల్గొన్న వీఓఏలు



గార్లలో..



మహబూబాబాద్ రూరల్: సమ్మెలో పాల్గొన్న వీఓఏలు



బయ్యారం: దీక్షలో కూర్చున్న వీఓఏలు



నెల్లికుదురు: వీఓఏల నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు

నియోజకవర్గ ప్రజలే నా 'బలగం'

● ఎమ్మెల్యే డీఎస్.రెడ్యానాయక్

చిన్నగూడూరు: నియోజకవర్గ ప్రజలే నా బలం బలగం అని, వచ్చే ఎన్నికల్లో ఏడోసారి అపార మెజార్టీతో గెలిపించాలని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ కోరారు. మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఎమ్మెల్యే రెడ్యానాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గ దేవాలయంలో ప్రజలే నా దేవుళ్లు అన్నారు. నియోజకవర్గంలోని ప్రతీ తండాకు సీసీ రోడ్లు నిర్మించామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఇంటింటికి శుద్ధి నీరు, రైతులకు 24గంటల ఉచిత కరెంట్ అందిస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు కేసీఆర్ తెలంగాణలో అమలు చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో 90 సీట్లు బీఆర్ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీ కవిత, ఎమ్మెల్సీ రవీందర్‌రావు మాట్లాడారు. గ్రామాల మాదిరిగా తండాలను ఎమ్మెల్యే రెడ్యా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. చెక్ డ్యాంలు కట్టి రైతులకు సాగునీరు, పండిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, బీఆర్ఎస్ యువ నాయకులు డీఎస్ రవిచంద్ర, ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్ రెడ్డి, జెడ్పీటీసీ మూల సునీత మురళీధర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మంగపతిరావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాంసింగ్, మండల ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మల్లయ్య, వైస్ ఎంపీపీ వీరన్న, కో ఆప్షన్ సభ్యులు మోసిన్‌బేగ్, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఆయూబ్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీని గజమాలతో సత్కరిస్తున్న నాయకులు



సమ్మేళనానికి హాజరైన ప్రజలు

ఈతకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి

మహబూబాబాద్ రూరల్: పిల్లలు, పెద్దలు ఎవరైనా సరే ఈతకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని మహబూబాబాద్ టౌన్ సీఐ వై.సతీష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని చెరువులు, కుంటల వద్ద పోలీసులు సోమవారం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా టౌన్ సీఐ వై.సతీష్ మాట్లాడుతూ.. చెరువులు, కుంటల్లో నీరు బాగా ఉన్నందున ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. పెద్దవారు వెంట ఉన్నప్పుడు మాత్రమే చిన్నవాళ్లు ఈతకు వెళ్లాలన్నారు. జిల్లా కేంద్రంలోని నిజాం చెరువు, కంబాల చెరువు, మున్నేరు వాగు, రాబద్రి చెరువు, బంధం చెరువు, గుల్లకుంట కాలనీ చెరువు ప్రాంతాల్లో టౌన్ ఎస్సైలు రవి, గోపి, విజయరామ్ కుమార్, పోలీసు సిబ్బంది రమేష్, రుద్రయ్య, సత్రాం, నరేష్ హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేశారు.



నిజాం చెరువు వద్ద హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన పోలీసులు

చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్సీ



మహబూబాబాద్: చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్: మున్సిపాలిటీ పరిధిలోని శనిగపురం గ్రామంలో వార్డు కౌన్సిలర్ హరిసింగ్‌నాయక్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయగా ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు హరిసింగ్‌నాయక్, ఎడ్ల వేణుమాదవ్, బీఆర్ఎస్ నాయకులు కన్నా, జెర్రిపోతుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సోమవారం వివేకానందసెంటర్‌లో ఫారెస్ట్ ఆఫీస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను కమిషనర్ టి.ప్రసన్నరాణి ప్రారంభించారు.

కేసముద్రం: మండల కేంద్రంలోని మార్కెట్ ఎదురుగా బీఆర్ఎస్ నేత హరీశ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సోమవారం రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ దామరకొండ ప్రవీణ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకుడు నీలం దుర్గేష్, మార్కెట్ డైరెక్టర్ జాటోత్ హరీశ్‌నాయక్ ప్రారంభించారు.

నిల్వ చేసిన రేషన్ బియ్యం స్వాధీనం

గూడూరు: రేషన్ బియ్యం, నల్లబెల్లం, పటిక, నాటుసారా అక్రమ వ్యాపారాలకు పాల్పడుతూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై రాణాప్రతాప్ హెచ్చరించారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. మండలంలోని నాయకపల్లికి చెందిన చాపల నాగేశ్వర్‌రావు అనే వ్యక్తి ఇంటి ప్రాంతంలో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉన్నాయనే సమాచారం వచ్చిందన్నారు. వెంటనే సిబ్బందితో వెళ్లి తనిఖీ చేయగా 25క్వింటాల రేషన్ బియ్యం బస్తాలలో లభించాయన్నారు. అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



పట్టుకున్న రేషన్ బియ్యం చూపిస్తున్న ఎస్సై

అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

కేసముద్రం: అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికభవనంలో 40మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, 269 మందికి రంజాన్ కిట్లను అందజేశారు. ముస్లింల కోరిక మేరకు షాదీఖానాకు స్థలాన్ని ఇచ్చేందుకు ముందుకు వచ్చిన బీఆర్ఎస్ నాయకుడు సంకు శ్రీనివాస్‌రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో ఎంపీపీ వోలం చంద్రమోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, కేసముద్రం మార్కెట్ చైర్‌పర్సన్ నీలం సుహాసిని దుర్గేష్, తహసీల్దార్ ఫరీద్, ఎంపీడీవో రవీందర్‌రావు, వైస్ ఎంపీపీ రావుల నవీన్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ దామరకొండ ప్రవీణ్‌కుమార్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సట్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు ఎండి.నజీర్, మార్కెట్ డైరెక్టర్ జాటోత్ హరీశ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అన్ని మతాలకు ప్రాధాన్యం

గూడూరు: తెలంగాణ వచ్చాక అన్ని మతాలకు ప్రాధాన్యత లభిస్తుందని ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని మజీదులో సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లింలకు ప్రభుత్వం అందించిన రంజాన్ బహుమతులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బానోతు సుజాత, ఎంపీడీఓ రోజారాణి, జెడ్పీ కోఆప్షన్ ఎండీ.ఖాసీం, ఎండీ.రహీంపాష, వైస్ ఎంపీపీ ఆరె వీరన్న, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముక్కా లక్ష్మణ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాన

మహబూబాబాద్: అన్నివార్డుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మున్సిపాలిటి పరిధిలోని 24వ వార్డులోని లెనిన్‌నగర్ కాలనీలో రూ.5లక్షలతో, యాదవనగర్ కాలనీలో రూ.14.99 లక్షలతో సీసీ రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా రూ 21.94లక్షలతో అభివృద్ధి చేసిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇందిరానగర్ కాలనీలో అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ మార్నెని వెంకన్న, డీఈ సీహెచ్ ఉపేందర్, ఏఈ సురేష్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పరామర్శ..

నెల్లికుదురు: మండలంలోని వివిధ గ్రామాలల్లో మృతి చెందిన బాధిత కుటుంబాలను సోమవారం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పరామర్శించారు. కార్యమంలో రైతు సమితి జిల్లా కోఆర్డినెటర్ భూక్య బాలాజీ నాయక్, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, జెడ్పీటీసీ సభ్యుడు మేకపోతుల శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కేసముద్రం: రంజాన్ కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్



మహబూబాబాద్: సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

గ్రామాల్లో 'ఇఫ్తార్' నిర్వహించాలి

డోర్నకల్: ఇఫ్తార్ విందును గ్రామాల్లో ఏర్పాటు చేయాలని ముస్లింలు కోరారు. ఈనెల 20న ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఇఫ్తార్ విందుపై స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ముస్లింలతో తహసీల్దార్ స్వాతిబిందు సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, కోఆప్షన్ సభ్యులు లాల్ మియా, తదితరులు పాల్గొన్నారు.

అన్ని మతాలకు ప్రాధాన్యం

తొర్రూరు: దేశంలో ఎక్కడా లేని విధంగా సర్వ మతాలకు సీఎం కేసీఆర్ సమ ప్రాధాన్యం ఇస్తున్నారని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని సోమవారం డివిజన్ కేంద్రంలోని మసీదులో ప్రభుత్వం తరపున ముస్లింలకు కానుకలు అందించారు. కార్యక్రమంలో తహసీల్దారు నాగేంద్రప్రసాద్, వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎండీ జలీల్, పంజా కల్పన, మసీద్ అధ్యక్షుడు ఎండీ అలీం, ముస్లిం ప్రతినిధులు, తదతరులు పాల్గొన్నారు.

మెడికల్ బిల్లులు చెల్లించాలి

నెహ్రూసెంటర్: తనకు రావాల్సిన మెడికల్ బిల్లులు చెల్లించాలని రిటైర్డ్ సూపరింటెండెంట్ (పంచాయతీరాజ్‌శాఖ) టి.రఘురామయ్య సోమవారం అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుండె సంబంధిత ఆపరేషన్ అనంతరం రెగ్యులర్ చెకప్‌లో భాగంగా హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నానని, సదరు బిల్లులను మహబూబాబాద్ పంచాయతీ కార్యాలయంలో సమర్పించినప్పటికీ 45రోజులు దాటిన నేటి వరకు ట్రెజరీకి పంపకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి మెడికల్ బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

నల్లబ్యాడ్జీలతో జేపీఎస్‌ల నిరసన



బయ్యారం: నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్యదర్శులు



డోర్నకల్: నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న కార్యదర్శులు



గార్ల ఎంపీడీఓ కార్యాలయం వద్ద..



పెద్దవంగరలో..

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ.. సోమవారం పలు మండల కేంద్రాల్లో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి జేపీఎస్‌లు నిరసన తెలిపారు. ప్రొబేషన్‌రీ కాలం పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. - సాక్షి నెట్‌వర్క్

సంక్షిప్త సమాచారం

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

దంతాలపల్లి: మండలం బిరిసెట్టిగూడెం గ్రామంలో చికిత్స పొందుతున్న గీత కార్మికుడు సోమవారం మృతిచెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గనగాని మల్లయ్య (60) కొద్ది రోజుల క్రితం ట్రాక్టర్ ఢీ కొనడంతో చికిత్స నిమిత్తం వరంగల్‌లో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కొన్నిరోజుల చికిత్స అనంతరం ఇంటికి తీసుకు వచ్చారు. గ్రామంలో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

దంతాలపల్లి: మండల కేంద్రంలో సోమవారం అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ స్వాధీనం కేసునమోదు చేసినట్లు ఎస్సై జగదీష్ తెలిపారు. మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా గ్రామంలో గల పాలేరు వాగు నుంచి ఇసుక తరలిస్తున్న సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని కట్ల వీర్యయ్య, డ్రైవర్ మంద రామప్పపై కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మామిడి రైతులకు న్యాయం చేయాలి

దంతాలపల్లి: మహబూబూబాబాద్, సూర్యాపేట్, ఖమ్మం జిల్లాల నుంచి మామిడి పండ్లను అమ్ముకోవడానికి మండల కేంద్రానికి వస్తున్న రైతులకు న్యాయం చేయాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. సోమవారం ఇదే విషయంపై గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. టన్నుకు క్వింటా తరుగు తీయడమే కాకుండా, రైతులకు ఇచ్చే డబ్బుల నుంచి 10శాతం కమీషన్ తీసుకుంటున్నారని ఆరోపించారు.

ఆర్థికసాయం

గార్ల: ప్రమాదవశాత్తు వెన్నుపూస విరిగిపోయి మంచం పట్టిన ధారావత్ మోతీలాల్‌కు సోమవారం బీఎస్పీ పార్టీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షుడు బాదావత్ ప్రతాప్ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశాడు. సంబంధిత అధికారులు స్పందించి మోతీలాల్‌కు పింఛన్ మంజూరు చేయాలని కోరాడు. ఆయన వెంట బీఎస్పీ నాయకులు కాంతారావు, అజ్మీర వెంకన్న, లోకేష్, వాసు, తదితరులు పాల్గొన్నారు.

జీఓ 17ను రద్దు చేయాలి

కురవి: ఆసరా పెన్షన్ల మంజూరు పరిమితి విధించే జీఓ నంబర్ 17ను వెంటనే రద్దు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి సయ్యద్ ఖాజా డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగుల ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు ఇవ్వాలని, అర్హులైన ప్రతీ ఒక్కరికి రూ.10వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు మల్లికార్జున్, సీతరామయ్య, సారయ్య, వెంకటమల్లు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' ప్రారంభం

గార్ల: మండలంలోని సేరిపురం పంచాయతీలో కంటి వెలుగు కేంద్రాన్ని సర్పంచ్ ధరావత్ సక్రు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అజ్మీర రమేష్, కార్యదర్శి నరసింహారావు, వైద్యులు తిరుపతి, కవిత, రామకృష్ణ, రాధాకృష్ణ పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల ఆందోళన

బయ్యారం: విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి వారిని విధుల్లో కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని కంబాలపల్లి సబ్ స్టేషన్ ఎదుట ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో సబ్‌డివిజన్ కార్యదర్శి మోకాళ్ల మురళీకృష్ణ, నాయకులు పొమ్మయ్య, నాగేశ్వరరావు, లింగన్న, రాంబాబు, సమ్మయ్య పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

కొత్తగూడ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని, ఈనెల 26నుంచి ఆలేరులో జరిగే అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు సన్న పొమ్మయ్య సోమవారం కోరారు. సమావేశంలో దేవేందర్, రాంచంద్రు, సోమన్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


సర్వసభ్య సమావేశం వాయిదా

కొత్తగూడ: కోరం లేక పొగుళ్లపల్లి పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం సోమవారం మళ్లీ వాయిదా పడింది. పీఏసీఎస్‌కు 13మంది డైరెక్టర్లు ఉండగా చైర్మన్ దేశిడి శ్రీనివాసరెడ్డితోపాటు మరో నలుగురు డైరెక్టర్లు హాజరయ్యారు. గతంలో రెండుసార్లు ఇదే విధంగా వాయిదా పడటంతో సీఈఓ వెంకన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈనెల 25న సభ నిర్వహించేందుకు అందరికి సమాచారం ఇవ్వాలన్నారు. మళ్లీ వాయిదా జరిగితే కమిటీ మొత్తాన్ని రద్దు చేయాల్సి వస్తుందన్నారు.

గ్రీవెన్స్‌డే సద్వినియోగం చేసుకోవాలి

కొత్తగూడ: ప్రతీ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్ డే సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ చందా నరేష్ అన్నారు. గ్రీవెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఇండియన్ బ్యాంకు సేవలు సరిగా అందడం లేదని, గిరి ప్రగతి రుణాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు బోడ నవీన్ గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ భారతి, అధికారులు పాల్గొన్నారు.

'బలగం' ప్రదర్శన



కురవి: కుటుంబ బంధాలను, బంధుత్వాలను, అనురాగాలను, ఆప్యాయతలను కళ్లకు కట్టినట్లుగా తెరకెక్కించిన 'బలగం' చిత్రప్రదర్శన కార్యక్రమాన్ని సీరోలు మండలం కొత్తూరు(సీ) గ్రామంలో ఆదివారం రాత్రి ప్రదర్శించారు. గ్రామానికి చెందిన కొంపెల్లి వెంకటేష్‌గౌడ్ తన తల్లిదండ్రులు సాయిలు–సాయమ్మ జ్ఞాపకార్థ సొంత ఖర్చులతో బలగం చిత్రాన్ని ప్రజలకు చూపించారు.


ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

తొర్రూరు రూరల్: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని వెలికట్ట గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచులు పుష్పలీల, కాలునాయక్, సీఈఓ మురళి, పీఏసీఎస్ డైరెక్టర్ టీకా నాయక్, నాయకులు రాములు, యాకయ్య, ఏఈఓ జమున పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న నాయకులు

పెరిగిన చార్జీలు చెల్లించాలి



మహబూబాబాద్ రూరల్: దడవాయిలకు పెరిగిన చార్జీలను చెల్లించాలని దడువాయిల సంఘం జిల్లా అధ్యక్షుడు సరసాని సురేందర్ రెడ్డి అన్నారు. మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్లో పని చేస్తున్న దడువాయిలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన తెలిపారు. అనంతరం ఏఎంసీ సెక్రటరీ రాజేందర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి చింతల ఉప్పలయ్య, కోశాధికారి రామకృష్ణ, మంగీలాల్, దస్రు, లింగమూర్తి, రమేష్, అశోక్, రామకృష్ణ, అశోక్ పాల్గొన్నారు.